## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:87 | గురువారం ,అక్టోబరు 23, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఇది మంచి ప్రయత్నం..
### కానీ పుతిన్ అంగీకరిస్తారో లేదో: జెలెన్స్కీ



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంత కాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే యుద్ధం ఆపేందుకు ఇటీవల ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. వారు ఎక్కడున్నారో అక్కడే యుద్ధాన్ని ఆపి చర్చలు జరపాలని ఇరుదేశాలకు సూచించారు. ఈ విషయంపై తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందించారు. పేజి 2లో ▶

## భారీగా దిగొచ్చిన పసిడి..
### ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం



హైదరాబాద్: రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా కాస్త దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది.బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. పేజి 2లో ▶

## తిరుమలలో భారీ వర్షం.. కనువిందు చేస్తున్న జలపాతాలు



**తిరుమల: అక్టోబర్ 22**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. మరోవైపు తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. వర్షం ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్‌లో ప్రయాణించే వాహనాల డ్రైవర్లను తితిదే అప్రమత్తం చేస్తోంది. వర్షం ప్రభావం నేపథ్యంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు.తిరుగిరులు సరికొత్త శోభ సంతరించుకున్నాయి. శేషాచలం అటవీ ప్రాంతంలోని జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. ఎగువన కురిసిన భారీ వర్షాలతో ఒకటో కనుమరహదారిలో ఉన్న మాల్వాడి గుండం జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అలిపిరి శ్రీవారి పాదాల చెంత ఉన్న కపిలతీర్థం జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. ఏడుకొండల్లో పరచుకొన్న పచ్చదనం.. ఎత్తైన ప్రాంతం నుంచి దూకుతున్న జలపాతాలు భక్తులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. కపిలతీర్థం వద్ద జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పుష్కరణిలో భక్తులను స్నానానికి అనుమతించడం లేదు.

## లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి ప్రణాళికలు..
### దుబాయ్ పర్యటనలో సీఎం చంద్రబాబు



- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈలో తన తొలిరోజు పర్యటనను ప్రారంభించారు.
- దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సీఎం సమావేశమయ్యారు.
- ప్రధాని మోదీ చొరవ వల్ల దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, భారతదేశం బ్రాండ్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఆయన ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు.
- భారతదేశం-యూఏఈ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని మోదీ కృషే కారణమని కొనియాడారు.

పేజి 2లో ▶

## మరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం..
### శోభా గ్రూప్ రూ.100 కోట్ల విరాళం



ఏపీ రాజధాని అమరావతి లో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయ నిర్మాణానికి శోభా గ్రూప్ విరాళం ప్రకటించింది. శోభా గ్రూప్ సంస్థ అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు రూ.100 కోట్లు విరాళం ప్రకటించడంపై ప్రత్యేకంగా అభినందించారు. పేజి 2లో ▶



## పోలీసు కస్టడీకి ములకల చెరువు నకిలీ మద్యం కేసు నిందితులు

**విజయవాడ: అక్టోబర్ 22**
ములకల చెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసు నిందితులను ఏడు రోజులపాటు కస్టడీకి ఇస్తూ విజయవాడ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో ఉన్న ఏ1 జనార్ధన్‌రావు, విజయవాడ జైలులో ఉన్న ఏ2 జగన్‌మోహన్‌రాజును అధికారులు ఎల్లుండి అదుపులోకి తీసుకోనున్నారు. ఏ13 తిరుమలశెట్టి శ్రీనివాస్‌నూ కస్టడీకి కోరుతూ ఎక్సైజ్‌శాఖ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. శ్రీనివాస్ కస్టడీ పిటిషన్‌పై విచారణను విజయవాడ కోర్టు గురువారానికి వాయిదా వేసింది.

## అల్పపీడనం ప్రభావం.. ఏపీలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్



2 లో

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి



- ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
- నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు.
- నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.
- అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

2 లో

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




సైన్స్, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు హైదరాబాద్ నగరం కేంద్రంగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాయదుర్గం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో గ్లోబల్ ఈవెంట్స్ ఆఫ్ పయనీరింగ్ అండ్ అడ్వాన్సింగ్ క్వెస్ట్ (జియో ప్యాక్) ఆధ్వర్యంలో

2 లో

## భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారింది: మంత్రి లోకేశ్



భారత్-ఆస్ట్రేలియా వాణిజ్యంలో ఏపీది కీలక పాత్ర అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా ఉందన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేశ్.. బ్రిస్బేన్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య స్నేహపూర్వక ద్వైపాక్షిక వాణిజ్యం కొనసాగుతోందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు అమలవుతున్నాయని చెప్పారు. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిందని వివరించారు.
ఏపీలో పారిశ్రామికవేత్తల కోసం సులభతర పాలసీలు అమలుచేస్తున్నట్లు చెప్పారు ఆర్సెలార్ మిత్తల్ సంస్థ రూ.1.35 లక్షల కోట్లతో అనకాపల్లి సమీపంలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోందని వివరించారు. ప్రస్తుతం భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా మారిందన్నారు. నవంబర్‌లో 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025కి హాజరుకావాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తి: మంత్రి పార్థసారథి



**అమరావతి: అక్టోబర్ 22**
కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

## మా భద్రత మేం చూసుకుంటాం.. ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదు: నెతన్యాహు



ఇజ్రాయెల్ తన భద్రతను తానే చూసుకుంటుందని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. తమ దేశం అమెరికా రక్షిత ప్రాంతం కాదని స్పష్టం చేశారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం ఆయన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో భేటీ అయ్యారు. అంతకుముందు ఈమేరకు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే.. భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఎదురయ్యే ముప్పును తిప్పికొట్టేందుకు ఇజ్రాయెల్‌కు పరిమిత అవకాశాలే లభిస్తాయన్న ఆందోళనల నడుమ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న జేడీ వాన్స్ సైతం నెతన్యాహు తో సమావేశం ప్రారంభానికి ముందు విలేకరులతో మాట్లాడారు. శాంతి మార్గంలో అనేక అడ్డంకులు ఉన్నాయని తెలిపారు. “మా ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, ఆ సంస్థ ఇకపై ఇజ్రాయెల్ కు ముప్పు కాదని నిర్ధరించడం, గాజాను పునర్నిర్మించడం వంటి పనులు చేయాల్సి ఉంది. ఇవన్నీ అంత సులభం కాదు. కానీ.. ఆశావహ దృక్పథంతో ఉన్నాం” అని పేర్కొన్నారు. హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య కాల్పుల విరమణ తాను ఊహించిన దానికన్నా మెరుగ్గా సాగుతోందని అంతకుముందు ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

గాజాలో మానవతా సాయం అందించేందుకు ఐరాస ఏజెన్సీ ‘యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ’ను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ‘ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్’ సూచించింది. హమాస్‌కు సాయం అందిస్తోందనే కారణంతో పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐరాస సంస్థ (%ఖచీ=ఔూ%)ను ఇజ్రాయెల్ నిషేధించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఐరాస జనరల్ అసెంబ్లీ గత ఏడాది ఐసీజేను ఆశ్రయించింది. ఈ క్రమంలోనే యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ సహా ఐరాస, దాని సంస్థలు అందించే సహాయ కార్యక్రమాలను అనుమతించాలని ఐసీజే అధ్యక్షురాలు యుజీ ఇవాసవా ఆదేశించారు.

## భారత సైన్యంలో ‘భైరవ్’.. తొలి బెటాలియన్ రెడీ!



భారత సైన్యంలో ఆధునిక పరిజ్ఞానం, శక్తిమంతమైన ఆయుధాలతో శరవేగంగా స్పందించే ‘భైరవ్’ బెటాలియన్‌లు సిద్ధమవుతున్నాయి. నవంబర్ 1న తొలి బెటాలియన్ సైన్యంలో మోహరించనున్నట్లు భారత సైన్యం (పదాతిదళ) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ అజయ్ కుమార్ వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో ఇటువంటి 25 బెటాలియన్లను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో భైరవ్ యూనిట్‌లో 250 మంది సుశిక్షిత జవాన్లు ఉండనున్నట్లు చెప్పారు.“ఇప్పటికే ఐదు భైరవ్ బెటాలియన్లు ఏర్పాటయ్యాయి. వీటిని నిర్దేశించిన ప్రాంతాల్లో మోహరించారు. అక్టోబర్ 1 నుంచి శిక్షణ కొనసాగుతోంది. నెల చివరి నాటికి పూర్తవనుండగా.. తొలి బెటాలియన్ పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. మరో నాలుగు బెటాలియన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రానున్న ఆరు నెలల్లో ఇటువంటివి 25 బెటాలియన్లను ఏర్పాటు కానున్నాయి” అని డైరెక్టర్ జనరల్ అజయ్ కుమార్ వెల్లడించారు.

### దుష్ట శిక్షణకే ఆపరేషన్ సిందూర్

భారత సైన్యంలోని ప్రత్యేక బలగాలకు, సంప్రదాయ పదాతిదళాల మధ్య ఉన్న అంతరాన్ని ఇవి భర్తీ చేస్తాయని సైనికాధికారులు చెబుతున్నారు. ఈ భైరవ్ యూనిట్‌లో 250 మంది సుశిక్షిత జవాన్లు, ఏడు నుంచి ఎనిమిది మంది అధికారులు ఉండనున్నారు. సంఖ్యాపరంగా చిన్నగా ఉన్నప్పటికీ చాలా శక్తిమంతమనే చెప్పవచ్చు. సాధారణ పదాతిదళ బెటాలియన్లు చేపట్టలేని, ప్రత్యేక బలగాల అవసరం లేని ఆపరేషన్లను భైరవ్ యూనిట్లు చేపడతాయి. రిస్కు అధికంగా ఉన్న, శత్రు భూభాగంలోకి రహస్యంగా లోతుగా చొచ్చుకెళ్లాల్సిన ఆపరేషన్లపైనే దృష్టిసారించేందుకు వీలవుతుంది.

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

బయో ఇన్‌స్పైర్డ్ ఫ్రాంటియర్స్–2025 సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారని అన్నారు. నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో నగరంలో ఐఐటి, ట్రిపుల్ ఐటీ, హెచ్‌సీయూ, ఉస్మానియా యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు శాస్త్ర సాంకేతిక రంగాలకు దన్నుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఐటీ, రక్షణ వంటి అనేక రకాల క్లస్టర్స్‌లో పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పేస్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జియో ప్యాక్ సీఈఓ, వ్యవస్థాపకుడు ముర్తజ కురసాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తి: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

“ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చుప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం” అని మంత్రి పార్థసారథి అన్నారు.

## రవాణాశాఖ కీలక నిర్ణయం.. తెలంగాణలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు



హైదరాబాద్: తెలంగాణ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ సాయంత్రం 5గంటల నుంచి రాష్ట్రంలోని అన్ని చెక్ పోస్టులను రద్దు చేస్తున్నట్టు రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలు సంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## సీట్లపై కుదరని సయోధ్య.. లాలూతో అశోక్ గహ్లోత్ భేటీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రతిపక్ష ‘మహాగఠ్‌బంధన్’లో ఏకాభిప్రాయం కుదరలేదు. కొన్ని స్థానాల్లో కూటమికి చెందిన కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీల మధ్యే పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే ఆర్జేడీతో నెలకొన్న విభేదాలకు తెరదించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ రంగంలోకి దిగారు. బుధవారం ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్‌తో సమావేశమయ్యారు.

“బిహార్ లో ప్రతిపక్ష కూటమి గెలవడం ఎంతో ముఖ్యం. మహారాష్ట్రలో ‘మహావికాస్ అఘాడీ’ ఓటమి తర్వాత వస్తున్న ఎన్నికలు ఇవి. బిహార్ ఎన్నికలు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. సమాజంలో విభజనలకు కారణమైన, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన ఎన్డీయేను ఓడించాల్సిన అవసరం ఉంది. బిహార్ ప్రజలు ఈ పని చేయగలరు” అని లాలూతో భేటీ అనంతరం గహ్లోత్ మీడియాతో మాట్లాడారు. గురువారం మీడియా సమావేశం నిర్వహించనున్నామని, అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతామన్నారు.

ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) సిద్ధంగా ఉందా? అనే ప్రశ్నకు నేరుగా సమాధానం ఇచ్చేందుకు గహ్లోత్ నిరాకరించారు. “రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ మధ్య మంచి అనుబంధం ఉంది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ‘ఓటర్ అధికార్ యాత్ర’లో ఇది నిరూపితమైంది. ఇరునేతలు రాష్ట్రమంతా పర్యటించారు. వారు సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారు” అని

## ఇది మంచి ప్రయత్నం..

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ చేసిన ప్రతిపాదనలు సరైనవేనని..రాజీ చేయడానికి ఇది మంచి ప్రయత్నమని సమర్థించారు. అయితే దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరిస్తారో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తాను అమెరికా అధ్యక్షుడికి కూడా తెలియజేసినట్లు వెల్లడించారు.ఇటీవల ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ లోని అత్యంత కీలకమైన దొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాల్సిందేనని రష్యా అధ్యక్షుడు పట్టిబట్టినట్లు పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటి తమ సేనల ఆధీనంలో ఉన్న జపొరిజియా, ఖేర్సాన్‌లను ఉక్రెయిన్‌కు అప్పజెప్పేందుకు పుతిన్ సానుకూలతను వ్యక్తం చేశారని.. దీనికి ప్రతిగా ఉక్రెయిన్ దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు వాషింగ్టన్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇరుదేశాల నేతలకు పలు ప్రతిపాదనలు చేశారు.

### ఉక్రెయిన్‌పై రష్యా దాడి..

ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై మంగళవారం అర్ధరాత్రి రష్యా డ్రోన్..క్షిపణి దాడుల (%=బం౦ఋుఅ ఎతీశీఅవ, ఎఱం౦అశ్రీవ ఘ్ఱుఎ౧%)కు పాల్పడింది. ఈ దాడుల్లో ఓ చిన్నారి సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని పలు ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని..బుధవారం కూడా రష్యా దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ దాడిలో 18మంది గాయపడినట్లు కీవ్ పరిపాలన అధిపతి తైమూర్ వెల్లడించారు. దాడి కారణంగా దేశవ్యాప్తంగా అత్యవసర విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. విద్యుత్‌ను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా యుద్ధం ముగింపుపై త్వరగా ఓ నిర్ణయం తీసుకోవాలని ట్రంప్ పుతిన్‌కు సూచించినప్పటికీ కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తుండడం గమనార్హం.

## భారీగా దిగొచ్చిన పసిడి.. ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం

మొదటి పేజీ తరువాయి

22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది.

ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి ప్రణాళికలు..

మొదటి పేజీ తరువాయి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుయూఏఈలో తన తొలిరోజు పర్యటన ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు.

రెండు దేశాల మధ్య వాణిజ్యం – పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. యూఏఈలోని వివిధ దేశాలకు చెందిన సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని సీఎం వెల్లడించారు. యూఏఈలో ఉన్న తెలుగు వారికి ఇండియన్ ఎంబసీ సహకారం అందించే అంశంపై భేటీలో చర్చ జరిగింది. ఆయా దేశాల్లో ఉన్న 4.08 లక్షల మంది తెలుగు ప్రజలకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం..

మొదటి పేజీ తరువాయి

దుబాయ్ లోని ప్రముఖ రియాల్టి సంస్థ శోభా గ్రూప్ ఫౌండర్ చైర్మన్ పీఎన్సీ మీనన్‌తో సీఎం సమావేశం అయ్యారు.పీ4 విధానంలో జీరో పావర్టీకి ప్రభుత్వ పరంగా చేస్తున్న ప్రయత్నాలను చంద్రబాబు వివరించారు. రాజధానిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా నిర్మిస్తున్నట్టు తెలిపారు. శోభా రియాల్టి సంస్థ కూడా ఇందులో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఏపీకి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని పీఎన్సీ మీనన్‌ను కోరారు. శోభా రియాల్టీ లాంటి దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సరైన గమ్యస్థానం ఏపీ అని వివరించారు. 3 ఏళ్లలో అమరావతిలో రహదారులు, నీటి సదుపాయం, నైపుణ్యం ఉన్న మానవ వనరులు వంటి మౌలిక సదుపాయాలు సిద్ధం అవుతాయని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా ఏఐ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు కానున్నాయని వివరించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖ, అమరావతి లాంటి నగరాలకు ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలు, కార్యక్రమాలను శోభా గ్రూప్ ఛైర్మన్ పీఎన్సీ మీనన్.. సీఎం చంద్రబాబుకు గుర్తు చేశారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని మీనన్‌ను సీఎం ఆహ్వానించారు.

## అల్పపీడనం ప్రభావం.. ఏపీలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నేడు ఏపీలోని ప్రకాశం, వైఎస్ఆర్ కడప, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. పల్నాడు జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో పాటు రాయలసీమలోని పలు చోట్ల వర్షం పడుతోంది.

నెల్లూరు జిల్లాలో నాలుగు రోజులుగా వర్షం కురుస్తోంది. ఏఎస్ పేట వద్ద గాలులకు చెట్లు విరిగిపడ్డాయి. పలు చెరువుల్లోకి వరద నీరు భారీగా చేరుతోంది. చేజెర్ల, అనంతసాగరం ప్రాంతాల్లో వరి పంట నీటమునిగింది. భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా సెలవు ప్రకటించారు. పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాల దృష్ట్యా కలెక్టరేట్‌లో 0861 2331261, 79955 76699 నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

కడప జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. రహదారులపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. కాలువల్లో వ్యర్థాలు, చెత్తా చెదారాన్ని నగరపాలక సిబ్బంది తొలగిస్తున్నారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు.

పొంచి ఉన్న వాయుగుండం ముప్పు రాష్ట్రానికి వాయుగుండం ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతం–ఉత్తర శ్రీలంక మధ్య అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయవ్యంగా కదిలి నైరుతి, పశ్చిమ బంగాళాఖాతం మధ్య మధ్యాహ్నం వాయుగుండంగా మారే అవకాశముంది. వాయవ్యంగా కదిలి 24 గంటల్లో వాయుగుండం మరింత బలపడే అవకాశముంది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా వైపు వాయుగుండం కదిలే అవకాశముంది. తమిళనాడు, కేరళలో వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మధ్యాహ్నం నుంచి తీరం వెంట 30–45 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

# ఘనంగా స్వేరోస్ డే వేడుకలు : కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు వట్టేపు కిషోర్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**

ఈరోజు కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి డివిజన్ స్వేరో అధ్యక్షులు వట్టేపు కిషోర్ ఆధ్వర్యంలో %=ఒదీ% గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వేరోస్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ ఆయన దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన సేవామూర్తి. ఆయన దూరదృష్టి, సేవా తపనతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గురుకుల విద్యా వ్యవస్థ ప్రారంభించి, విద్య ద్వారానే పేద పిల్లల జీవితాలు మారుతాయని



విశ్వసించిన శంకరన్ గారి ఆలోచనల నుండి జన్మించింది ఈ మహత్తర స్వేరో వ్యవస్థ. అలాంటి మహానుభావుడు ప్రారంభించిన ఆ గురుకుల వ్యవస్థ నుంచే పుట్టిన స్ఫూర్తిదాయక సంస్థే స్వేరోస్ నెట్వర్క్ అందుకే ఈ రోజు, ఎస్.ఆర్. శంకరన్ గారి జన్మదినం అక్టోబర్ 22 రోజునే మనం స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని సమావేశం తదనంతరం %వీ=ా% ఆఫీసు దగ్గర %ూ=% శంకరన్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ , భీమయ్య , మరియు వెల్దండ మండల స్వేరోస్ నాయకులు జంగిలి నిరంజన్, వంగూరు స్వేరోస్ నాయకులు మల్లేశ్ ,స్వేరోస్ ఫౌండేషన్ నెంబర్ అశ్విన్ కుమార్ , డివిజన్ మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, జిల్లెల మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, %దీ=ాం% నాయకులు దారమోని గణేష్ , స్వేరోస్ నాయకులు, వార్తవత్ కృష్ణ,వట్టేపు గణేష్, బుడుమ పాండు,అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన

**● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్,అక్టోబర్ 22**

విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో



పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం**

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**● జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీబీనగర్ బిఆర్ఎస్ నేతలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో ఎర్రగడ్డ డివిజన్ లోని క్లస్టర్ (303) లో పోలింగ్ బూత్ ఇంచార్జ్ యాదగిరితో కలిసి



ఇంటింటి ప్రచారంలో భాగంగా బీబీనగర్ మండల నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించి, తెలంగాణలో మార్పు తీసుకురావాలని ప్రతి ఓటర్ నీ విజ్ఞప్తి చేసి,ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ద్రోహాలను, హైడ్రా పేరుతో సామాన్యులకు పోట్టను కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెంగల్ వెంకట కిషన్ రావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మండల ఉపాధ్యక్షులు గుదే శ్రీశైలం, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమ్మీ గౌడ్,హాలో దిన్, కార్తీక్ గౌడ్, హేచం,లక్ష్మణ్ గౌడ్,బాలు నేత, హైమత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం బీజేపీ మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్ గారి మృతి పార్టీకి తీరని లోటు కుంజా ధర్మా

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22**

**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

ఇటీవల కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన బీజేపీ భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు శ్రీ సూరత్ సుదర్శన్ (77) గారి సంతాప సభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కుంజా ధర్మా గారి నివాసంలో జరిగింది. ఈ సందర్భంగాకుంజా ధర్మా మాట్లాడుతూ శ్రీ సుదర్శన్ గారు బిపిఎల్ కంపెనీలో పనిచేసి, రిటైర్ అయిన తరువాత పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో బీజేపీలో చేరి గత పదేళ్లుగా క్రమశిక్షణతో సేవలందించారని గుర్తు చేశారు. ఆయన ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు. గత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,




ఎంపీ ఎన్నికల్లో పార్టీ తరఫున పాల్గొంటూ, యువకులకు క్రమశిక్షణ, నిబద్ధతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అలాగే సుదర్శన్ కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని, తెలియజేస్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈసంతాప సభలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రామ్మోహన్ రావు, పీసీ కేశవ్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పేరం ఉపేందర్,మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, దురుసోజు పాండురంగ చారి, రామాచారి, డాక్టర్ పి పాపాయ్య, టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పాక్స్ పరిధిలో ధాన్యం సేకరణ ఖర్చు తగ్గించుకోవాలి...ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల అక్టోబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత,డిఈ మార్కెటింగ్ ప్రకాశ్,డి ఈ సివిల్ సప్లై జితేందర్,ఎమ్మార్వో వరంధన్,ఎయంసి సెక్రటరీ శ్రీనివాస్ రావు,పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎఎంసీ ఛైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీలు పెండెం రాములు,ముస్కు ఎల్లా రెడ్డి,మహేష్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి,పాక్స్ చైర్మన్ సందీప్



రావు,బాల ముకుందం,సుధాకర్ రావు, చిక్కుల భూమయ్యా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు రైతులు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ పంపు సెట్ ప్రారంభించిన బిజెపి నాయకులు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో వేసినటువంటి బోర్ కి నూతనంగా పంప్ సెట్ ఫిట్టింగ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా ఈ బోర్ పంపు బిజెపి నాయకులు గొల్లపెల్లి గ్రామ వాసులు కొబ్బరికాయలు కొట్టి బోర్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల కార్యదర్శులు దాసరి గణేష్ నంది నరేష్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం బిజెపి మండల ఉపాధ్యక్షులు శ్యాగ లక్ష్మన్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి జిల్లా ఐటీ ఇన్చార్జి ప్రకాష్ మండల బీజేవైఎం అధ్యక్షులు జితేందర్ రెడ్డి మారావేణి రంజిత్ కుమార్ మాలోత్ సాయి కిరణ్ నాయక్ దండు నవీన్ అజ్మీరా గణేష్ రమేష్ నాయక్ అలాగే గొల్లపల్లి గ్రామస్తులు బూత్ అధ్యక్షులు పందిర్ల మధు దాసరి పవన్ యోగేందర్ కుడుకల అరవింద్ అనిల్ పెన్జర్ల వెంకటేష్ మధు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్

**● అంత్యక్రియలకు వెళ్తూ అనంత లోకాలకు**

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22**







కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో బంధువులు చనిపోగా అంత్యక్రియలకు వెళ్తూ అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో మరియమ్మ మృతిచెందింది బైకు లిఫ్టు అడిగితే ఎక్కించుకుంటే ఓ బాధ ఎక్కించుకోకపోతే ఓ బాధ ఇలాంటి ఘటనలు జరుగుతే బాధ్యులు బైక్ ఎక్కించుకున్న వారే ప్రాణం పోయినాక ఆమెనే లిఫ్ట్ అడిగి ఎక్కింది అని చెప్పిన పోలీసులు వినరు ఏం చేసినా బైక్ నడిపిన వారిపై కేసు నమోదు అవుతుంది అందుకే లిఫ్ట్ అడిగిన మొహమాటం లేకుండా ఎక్కించుకోను అని చెప్పాలి.

# ఏదిరా పిహెచ్‌సీ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల శిబిరం

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 22:**

ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మరికాల సబ్‌సెంటర్ పరిధిలోని కొత్తూరు, రామాంజపురం గ్రామాల్లో మాతా%-%శిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్ నేతృత్వంలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భాస్కర్ చంటి పిల్లల తల్లులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, క్షయవ్యాధిగ్రస్తులు తదితరులను పరీక్షించారు. రక్తపోటు, మధుమేహం ఉన్న వారికి నెలవారీ మందులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలకు ఐరన్ మాత్రలు అందజేశారు. శిబిరంలో మొత్తం 42 మంది పరీక్షలు చేయించుకున్నారు, వీరిలో గర్భిణీలు 6, బాలింతలు 4, క్షయవ్యాధి రోగి 1, రక్తపూత సేకరణ 2, ఆర్డిటి పరీక్షలు 2 నిర్వహించగా, ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత విద్యాభివృద్ధికి కాఫెడ్ అవగాహన సదస్సు

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 22:**



వెంకటాపురం మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో యువత విద్యాభివృద్ధి పై అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు, కళాశాల లెక్చరర్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కాలేజీకి హాజరు కావాలని, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. లూర్ధు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించే వరకు పట్టుదలగా ఉండాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 90 మంది విద్యార్థులు, కళాశాల లెక్చరర్లు, కాఫెడ్ కోఆర్డినేటర్లు జి.హనుమంత్, జి.కామేష్, యానిమేటర్లు భాస్కర్, ఇందిరా, ఉష, పద్మ పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టిన ఆర్టీవో

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22**







రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద టిఎస్ 23 ఈ 6892 ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న కరీంనగర్ స్పెషల్ ఆర్టిఓ రజినీ దేవి ట్రాక్టర్కు పేపర్లు క్లియరెన్స్ లేవని ట్రాక్టర్ను ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు తరలించారు పేపర్లు క్లియరెన్స్ లేకపోవడం చట్టరీత్య నేరమని ఆర్టీవో అన్నారు ఏ వెహికల్ అయినా కాగితాలు క్లియరెన్స్ గా ఉండాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్టీవో రజిని దేవి అన్నారు.



# కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల అక్టోబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం, అస్తిత్వ,ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత కొమురం భీమ్ గారి జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలో కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట బోయే బిడ్డ ఆడ మగ తెలపడం నేరం లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష రూ.10,000 జరిమాన

**జన సముద్రం న్యూస్ : అక్టోబర్ 23 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో బుధవారం రోజు పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. వి. వాణిశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు



సంవత్సరాల జైలు శిక్ష రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గర్భస్థ శిశు వు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నది అని అన్నారు. ఈ రోజు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, డిస్ట్రిక్ట్ అప్రేపియేట్ కమిటీ కి అనుమతించడం కొరకు సిఫారసు చేయడం జరిగింది అని అన్నారు. ఇందులో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రామగుండం దరఖాస్తు కూడా ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు, శ్రీ రాజ గోపాల్ కోరారు. జిల్లా సమైక్య గ్రూపు సమావేశం లలో లింగ వివక్షత పై అవగాహన కల్పిస్తామని జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ అన్నారు. ఈ సమావేశంలో డా.రవీందర్, పిల్లల వైద్య నిపుణులు, పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, స్నేహ శ్రీపతి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, జగన్ డి. పి.ఆర్.ఓ., ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గోన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ15వ వార్షికోత్సవం

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన వేముల మమత మహేష్ గౌడ్ దంపతులు**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున దేవాలయంలో హోమం, అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమాలకు దేవాలయ



ఫౌండర్ మరియు చైర్మన్,గ్రామ మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ దంపతులు విచ్చేసి హోమం,అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్లు వేముల సత్తయ్య గౌడ్,వేముల పరమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్,మాజీ వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్,మండల కృష్ణ గౌడ్,వేముల శంకర్ గౌడ్,నానావత్ సురేష్ నాయక్,నాయకులు వేముల మహేశ్వర్ గౌడ్,వేముల కుమార్ గౌడ్,మంతెన సాయి రెడ్డి,వేముల ప్రకాష్ గౌడ్, వేముల విక్రమ్ గౌడ్, వేముల పృథ్వీ రాజ్ గౌడ్, కట్కూరి భాను గౌడ్,కట్కూరి మంగ, కట్కూరి శ్రావణి, డొంకెన శ్రావన్ గౌడ్,వేముల మణిశరణ్ గౌడ్,దేవాలయ అర్చకులు దేవనూరి రాజేశ్వర్ శర్మ మరియు గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 22,**

ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏఎంసి డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి మరియు మల్లు నందిని విక్రమార్క గారి ప్రధాన అనుచరుడు అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



నరసింహారావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కేక్ కట్ చేసి అద్దంకి రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చేకూరి నాగార్జున సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ షేక్ జహంగీర్, గౌసుద్దీన్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్ దూదేకుల జానీ మధిర మండల, పట్టణ వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరంగ పనిచేస్తాం : ఎమ్మెల్యే కాలే యాదయ్య

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 హైతాబాద్**

షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో కోటి రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల పనులకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నైస్ చికెన్ మటన్ సెంటర్ ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిదులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్య , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి ద్వారకామై కాలనీలో డ్రైనేజీ సమస్యకు తోట నాగేష్ సొంత ఖర్చుతో పరిష్కారం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23**

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలి డివిజన్‌లో గల ద్వారకామై కాలనీలో శిథిలమైన డ్రైనేజీ మెయిన్ హోల్స్ సమస్యకు మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు తోట నాగేష్ చొరవతో పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా డ్రైనేజీ ప్లాస్టింగ్ సరిగ్గా లేకపోవడంతో ఎలుకల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలుకలు



ఇండ్లలోకి చొరబడి, గోడలు, బేస్‌మెంట్‌లకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ సమస్యను గుర్తించిన తోట నాగేష్, తన సొంత నిధులతో సుమారు పది మెయిన్ హోల్స్‌ను మరమ్మతు చేయించారు. ఈ చొరవతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తోట నాగేష్ సేవలను కొనియాడుతూ, ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు కూడా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకమై కాలనీ ప్రధాన కార్యదర్శి సంపత్, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల అక్టోబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం అగ్రికల్చర్ ఏవోగా నూతనంగా నియామకమైన తిరుపతి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రైతు సంక్షేమానికి కోసం కృషి చెయ్యాలని,రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎఓ తిరుపతికి సూచించారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల అక్టోబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిది**



జగిత్యాల జిల్లా రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ మనోహర్ ,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు పడిగేల రవీందర్ రెడ్డి మాజీ ఎయంసి ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,ఎయంసి సెక్రటరీ,రాయికల్ పట్టణ మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్**



యాదగిరి గుట్ట దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా స్వాతి నక్షత్ర శుభ సమయంలో గిరి ప్రదక్షణ చేసి,శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ పూజ కార్యక్రమంలో జియాపల్లి మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజ్ దంపతులు,నాయకులు బద్దం వెంకటరెడ్డి,ఇంద్రసేనారెడ్డి,నివాస్ రెడ్డి,హరి ప్రసాద్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,చేతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 23**



కూకట్పల్లి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అయ్యప్పలకు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా బుధవారం నుండి డిసెంబర్ 4 వ తారీకు వరకు అన్నదానం తన ఆధ్వర్యంలో దాతల సహకారంతో జరుగుతుందని, కావున అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు అందరూ అన్నదానం లో పాల్గొని ఆ అయ్యప్ప కృపకు పాత్రులు కాగలరని చెప్పడం జరిగింది.

# అంబేద్కర్ నగర్లో డ్రైనేజ్ మాన్యువల్స్ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 23**





కూకట్పల్లి 124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబెడ్కర్ నగర్ లో డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ మరియు మంజీరా వాటర్ కు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పగిలిన మ్యాన్ హోల్స్ స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేస్తామని అన్నారు. అలాగే కాలనీలోని కొన్ని గల్లీలలో మంజీరా వాటర్ ప్రెజర్ రావడం లేదని కాలనీ వాసులు తెలుపగా, జల మండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. కార్యక్రమంలో బోయకిషన్, బప్పిరప్ప, మంగళి వెంకటేష్, రంగ స్వామి, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ పుట్టినరోజు వేడుకలు

**మెట్ పల్లి: ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ఉపాధ్యక్షులు జంగం విజయ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ 'గౌరవ సలహాదారులు దాసం కిషన్ ఉపాధ్యక్షులు అఫ్రోజ్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ, కార్యవర్గ సభ్యులు పొన గని మహేందర్ సభ్యులు ఆగ సురేష్, ఏశమేని గణేష్ తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బేతిగల్ టు కరీంనగర్ నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్..

- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిన వేళ గ్రామస్తుల్లో ఆనందం
- గ్రామాల అనుసంధానికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి.
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- ఘన స్వాగతం పలికిన బేతిగల్ గ్రామస్థులు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 22

నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు హుజురాబాద్ డిపో



పరిధిలో జమ్మికుంట నుండి వయా బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వరకు నూతన బస్ సర్వీసును గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఈ రోజు నిజమయ్యిందని,ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని కొంతదూరం ప్రయాణించారు. జమ్మికుంట



నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి, భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఏళ్లుగా ఈ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23



సదర్ ఉత్సవాలు మల్కాజిగిరి చౌరస్తాలో మంగళవారం రాత్రి యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి వాటిని సదర్ వేదిక వద్ద వాటితో రకరకాలుగా విన్యాసాలు చేపిస్తారు ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘసేవకులు మండల రాధకృష్ణ యాదవ్ టిడిపి మల్కాజిగిరి కోఆర్డినేటర్ బహుజన కులాల చైతన్య వేదిక నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు ప్రొఫెసర్ అయిల చంద్రయ్య , బహుజన నాయకులు జీడి నవీన్ గౌడ్, జినికుంట్ల రమేష్ గౌడ్, అశోక్ యాదవ్, వినోద్ యాదవ్, చిన్న యాదవ్, బృందావన్ యాదవ్, జోగు శ్రీనివాస్, వేమవరపు లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, శేఖర్ రెడ్డి, పేపర్ శ్రీనివాస్, సల్మోహన్, డేవిడ్, వేణు, గోపాలకృష్ణ యాదవ్, షఫీ, మంజుల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలోని జిపిఆర్ విల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి.శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ జన్మదిన వేడుకలో మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,నాయకులు తూపెల్లి కొండల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నరేష్,గోపి నాయక్,ప్రదీప్,రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,సోమ శివకుమార్,దేశం విజయ్ గౌడ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్న చేస్తున్న. ఇద్దరు విలేకరులు ఒకరు అరెస్టు ఒకరు పరారీ

- అశ్వారావుపేట లో విలేఖరి పేరుతో వసూళ్ల దందా కు పాల్పడిన ప్రెస్ రిపోర్టర్లు.

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వారావుపేట మండలం.సోమవారం. రోజు నారాయణపురం కాలనీ గ్రామానికి చెందిన పట్టేల మంగ అనే గిరిజన మహిళను మూడు సంవత్సరాల క్రితం కోర్టులో కొట్టేసిన కేసు పేరుతో నేను సత్తుపల్లి విలేకరిని అని చెప్పి, అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామానికి.



చెందిన పెనుగొండ సత్యనారాయణ. నారాయణపురం గ్రామానికి చెందిన. జక్కుల రాంబాబు. అనే ఇద్దరు విలేకరులు.భయపెట్టి 30000 రూపాయలు డబ్బులు డిమాండ్ చేసి ఇస్తే మీ మీద ఎటువంటి కేసు లేకుండా కోర్టులో పోలీస్ స్టేషన్లో మేము చూసుకుంటాం నీకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. లేకపోతే మీ పాతకేసులు మళ్లీ తిరగవేస్తారు. అని బెదిరించి.దోపిడీ చేసిన ప్రెస్ రిపోర్టర్ల పై సోమవారం రోజున కేసు నమోదు కాగా ఈరోజు పెనుగొండ సత్యనారాయణ డి ఎన్ బి న్యూస్ రిపోర్టర్ ను నేను మా సిబ్బంది అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం దమ్మపేట కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని. ఈ కేసులో మరో ముద్దాయి అయిన నారాయణపురం గ్రామానికి చెందిన. జక్కుల రాంబాబు, సూర్య ప్రెస్ రిపోర్టర్ పరారీలో ఉండగా అతని కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చేస్తున్నామని ఎస్సై యాయాతి రాజు అన్నారు,

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,మాజీ యంపిటిసి బొమ్మగొని బస్వయ్యగౌడ్,శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ యర్రబొతు శ్రీనివాస్ రావు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలెటి రాంకొండల్,తంతరపల్లి ప్రదిప్ గౌడ్,సందిగారి రవి శేఖర్,ఆలెటి బలరాం,ఆల్వా బలవంత్ రెడ్డి,ఆల్వా గోపాల్ రెడ్డి,బుర్రి బిక్షపతి,అల్వ గొపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

ప్రతి ఒక్కరు పుట్టినరోజు,పెళ్లిరోజుల లిసందర్భంగాఅనాధ ఆశ్రమంలో పేదలకు అన్నదానం చేయండి : పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షులు,మధిర సేవాసమితి. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బెజవాడ సత్యహరి గారి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు బెజవాడ బాబ్జి, అరుణ, రిషిత గార్ల ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని నిస్సి హరిణి ఆధ్వర్యంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అనాధలకు, వృద్ధులకు, మతిస్థిమితం లేని వారికి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధిరసేవాసమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ.... మధిర సేవా



సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలు నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం జరిగిందన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, సామినేని రామనాథం,చల్లా చెడే రామ కోటేశ్వరరావు,చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్),ఓట్టే సైదులు, గాలి ప్రసాద్, వందనపు శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, కొత్తూరు నరసింహారావు,జల్లా రాధాకృష్ణమూర్తి, కాజా శ్రీనివాసరావు, ఎస్కే ఖాదర్ ఆర్టీసీ రిటైర్డ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో పోలీసుల పాత్ర ప్రశంసనీయం: వెంకట్ రాములు

- సీఐ రాజుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రాములు

చింతపల్లి, అక్టోబర్ 22 (జనసముద్రంన్యూస్)



నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజును వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసుల పాత్ర కీలకమని వెంకట్ రాములు పేర్కొన్నారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, పోలీసు%–%ప్రజల మధ్య సమన్వయాన్ని మరింత బలపరచాలనే అభిప్రాయాన్ని ఇరువురూ వ్యక్తం చేశారు.సీఐ రాజు అందించిన ఆతిథ్యానికి చైర్మన్ వెంకట్ రాములు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా పోలీసు విభాగం సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు.

# నా అనేవాళ్లను కోల్పోయి అనాధగా మారిన సాద్విన్ కుమార్

- ఎవరైనా దాతలు ఆదుకోవాలని కోరుతున్న స్థానికులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట ఈరోజు రాగంపేట గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న సాద్విన్ కుమార్ తండ్రి మరణించి అనాధ అయిన విద్యార్థి కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు (10.000) పది వేల రూపాయలు బ్యాంక్ ఖాతాలో జమ చేసి ఖాతా బుక్ ను అందించడం జరిగింది. అన్ని విషయాలలో ముందుండే విద్యార్థి తండ్రి మరణించడంతో అనాధగా మారాడు. చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు.తన తండ్రి దీకొండ అశోక్ ఆదివారం రోజున గుండె నొప్పితో (హార్ట్ ఎటాక్) మరణించడంతో అనాధగా మారాడు. గత మూడు సంవత్సరాల క్రితం తన తల్లి ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో మరణించింది. మూడు సంవత్సరాల నుండి అన్ని తానై పెంచిన కొడుకుపై కొండంత ఆశలు పెట్టుకొని కంటికి రెప్పలా పెంచుకున్న



తండ్రి మరణించడంతో అనాధగా మారాడు. అంతకు ముందే గత 5 సంవత్సరాలకు ముందు తాత మరణించాడు, ఒక సంవత్సరం క్రితం నానమ్మ మూత్ర పిండాల వ్యాధితో మరణించారు. నాకు దిక్కెవరు అంటూ పిల్లాడు ఏడుస్తుంటే అక్కడి స్థానికులు కంటతడి పెట్టిన తీరు చూస్తే చాలా బాధ కలుగుతుంది. ఎవరైనా దాతలు కానీ, ప్రభుత్వం కానీ స్వచ్ఛంద సేవ సంస్థలు కానీ ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.22) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలోని జిపిఆర్ విల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్,సభ్యులు తుమ్మల నరసింహా రెడ్డి,ఎలుగల నరేందర్,కాసుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో చైర్మన్ మీడియా సమావేశం

- సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు త్వరలో ప్రారంభం ౹ రైతులు అధైర్య పడవద్దు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం చైర్మన్ బండారు నరసింహారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో సీసీఐ (%జజ×%) ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభమవుతుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు కపాస్ కిసాన్



యాప్ డౌన్‌లోడ్ చేసుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈసారి పత్తి కొనుగోలు తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు అనుమతిస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరగడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ నరసింహారావు పేర్కొన్నారు. మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లో కలిపి 40,943 ఎకరాల్లో పత్తి సాగు, మొత్తం 21,830 మంది రైతులు ఉన్నారని తెలిపారు. రైతులు స్లాట్ బుక్ చేసుకొని పత్తిని మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. "బుక్ చేసి రెండు లేదా మూడు సార్లు రాకపోతే, ఆ మొబైల్ నంబర్‌ను బ్లాక్ చేస్తాం" అని చైర్మన్ హెచ్చరించారు.అలాగే, ధాన్యం కొనుగోళ్లకు కూడా మూడు మండలాల్లో 42 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం తడవకుండా టార్పిన్లు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పాలక మండలి సభ్యులు అయిలూరి సత్యనారాయణ రెడ్డి, కర్నాటి రామారావు, అద్దకి రవికుమార్, తూములూరి రాజా, బానోత్ రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగన్న గౌడ్ ను పరామర్శించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23 సూర్యాపేట జిల్లా



హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి ఈరోజు హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారగాని నాగన్నగౌడ్ ను ఐ ఎన్ టి యు సి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి త్వరలోనే కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐఎన్టియుసి చింతకాయల రాము ఫ్రూట్స్ మర్చట్స్ సంఘం అధ్యక్షుడు బద్దం నాగేందర్ రైస్ మిల్ యూనియన్ అధ్యక్షులు సలికంటి జానయ్య టైల్స్ యూనియన్ అధ్యక్షుడు భూపతి శీను గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పాలకూరి లాలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను బకాయిలపై రివ్యూ మీటింగ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(అక్టోబర్.22) జనసముద్రం న్యూస్




పోచారం మున్సిపల్ కమిషనర్ ఎస్ నిత్యానంద్ అధ్యక్షతన బుధవారం రోజున పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని బ్లాక్ లో ఉన్న ఇంటి పన్నులు,ఇంటి పన్ను బకాయిలపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఇంటి పన్నులు బకాయిదారులపై సమాచారం ఇచ్చి అప్పటికి ఇంటి యజమాని టాక్స్ చెల్లించకపోతే డిమాండ్ నోటీసులు జారీ చేయాలి.అందరూ బిల్ కలెక్టర్లు కచ్చితంగా 100% టాక్స్ కలెక్షన్ చేయవలసిందిగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ లకు,బిల్ కలెక్టర్లుకు,వార్డు ఆఫీసర్లకు,టాక్స్ కలెక్షన్ వసూలు చేయవలసిందిగా ఆదేశించారు.ఇంటి పన్నులు,బకాయిలను వేగవంతముగా వసూలు చేయాలన్నారు.ఇట్టి రెవెన్యూ రివ్యూ మీటింగ్ లో రెవెన్యూ విభాగం కమిషనర్,మేనేజర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# అడుగుకో గుంత..అతుకుల బొంత

- భక్తులు. ప్రజలకు చింత
- తూతూ మంత్రంగా గుంతలకు ప్యాచ్ మరమ్మతులు
- ప్యాచీలు వేసిన కొద్ది రోజులకే బయటపడ్డ గుంతలు
- బురదమయంగా మారిన పెంచలకోన రోడ్డు
- రెండు లైన్ ల రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతున్న భక్తులు

ప్రభుత్వం నిర్దేశించిన కనీస నాణ్యత ప్రమాణాలను పాటించకుండా గుంతల మయమైన రోడ్డుకి తుతూ మంత్రంగా అతుకులు వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు.సక్రమమైన పద్ధతిలో మరమ్మతులు చేపట్టలేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఆదూరుపల్లి నుండి కొలపనాయుడు పల్లి. దాచూరు మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధికి భక్తులు చేరుకోవాలంటే ఈ రహదారి గుండానే వెళ్ళాలి అయితే ఈ రహదారి నరకానికి రా దారిగా మారింది. ఆ దారి మీద వెళ్లాలంటే వామ్మో ఆ రోడ్డుపై ప్రయాణించడం కష్టమేనని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అలాంటి రహదారులను చూసి ప్రయాణిస్తున్న ప్రజలు ఈ రహదారి అడుగుకో గుంత అతుకుల బొంతగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆదూరుపల్లి నుంచి గోనుపల్లి వరకు రహదారి అంతా గుంతలతో దారుణ స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రహదారి గుండా ప్రముఖ పుణ్యక్షేత్రానికి వెళ్ళే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏర్పడిన గుంతలకు ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్యాచీ ల పనులతో మరమ్మత్తులు చేపట్టారు. కానీ ఒప్పంద కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా చిన్నచిన్న ప్యాచ్ పనులు చేసి కనీస ప్రభుత్వ నాణ్యత తారుని కూడా ఉపయోగించలేదని. వారు వేసిన ప్యాచీలు చిన్నపాటి వర్షానికే తారంతా కొట్టుకుపోయి రోడ్డంతా బురద మయంగా మారింది వాహన చోదకులు ఆ బురదలో చిక్కుకుని కుయ్యో మొర్రో ఇవేం ప్యాచీలయ్యా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు ప్యాచీలు వేసిన కొద్ది రోజులకే మళ్లీ గుంతలు బయటపడడమే కాకుండా సక్రమమైన పద్ధతిలో మరమ్మతులు చేపట్టలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ప్రతిరోజూ భక్తులు ఈ మార్గం ద్వారా పెంచలకోన దేవాలయం వాటర్ ఫాల్స్ సౌందర్యాన్ని ఆస్వాదించేందుకు వెళ్తుంటారని ప్రజలు చెబుతున్నారు. కురుస్తున్న వర్షాలతో రహదారిపై మట్టి జారుడు పరిస్థితులు ఏర్పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. నెల్లూరు నుంచి పెంచలకోనకు వెళ్లడానికి ఈ ప్రధాన రహదారి గుండానే వెళ్లాల్సి ఉంది. అయితే ఈ రహదారి మార్గాన వెళ్ళే కార్లుతో పాటు ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు పడడమే కాకుండా వాహనాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్యాచీల పనుల కంటే ఆ గుంతలే నయం అన్నట్లుగా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పెంచలకోనకు వెళ్ళే రహదారి అయిన ఆదూరుపల్లి నుంచి గోనుపల్లి వరకు వెంటనే వెడల్పైన రెండు లైన్ ల నూతన రహదారిని ప్రారంభించి పూర్తి చేస్తే భక్తులతో పాటు ప్రజలు ఈ రహదారిన వెళ్లడానికి వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌఖ్యవంతమైన ప్రయాణం చేయవచ్చని భక్తుల తో పాటు ప్రజలు కోరుతున్నారు.

# ఏనుగుల బతుకమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ ఈరోజు ఇర్సులాపురం గ్రామానికి వెళ్లి ఏనుగుల బతుకమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఏనుగుల ఐలయ్య తో మాట్లాడుతూ మరణానికి గల కారణాలు తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్, రాస మల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారి గూడెం చర్చిలో రగ్గుల వితరణ



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్...

మధిర:-మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కోట.వెంకటరత్నం(సర్వేయర్) ఎర్రుపాలెం మండలం అయ్యవారి గూడెం గ్రామంలోని చర్చిలో భక్తుల సౌకర్యార్థం రగ్గులు వితరణ చేశారు.చర్చిలో ప్రార్థనలకు హాజరయ్యే భక్తులకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ వితరణ చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, చర్చి నిర్వాహకులు వెంకటరత్నం గారి కుటుంబ సేవాభావాన్ని అభినందించారు..

# వరద ప్రాంతాలలో సర్పంచ్ సుడిగాలి పర్యటన

వింజమూరు మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో బుధవారం నాడు సర్పంచ్ నల్లగొండ్ల సుజన క్షేత్ర స్థాయిలో సుడిగాలి పర్యటనలు చేశారు.గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నార్త్ ఎస్సీ కాలనీ నందు వర్షపు నీరు నిలిచిన విషయమును తెలుసుకున్న సర్పంచ్ సుజన సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించడంతో పాటు పంచాయితీ రాజ్ ఏఈ తిరుమలయ్యతో కలిసి ఎస్సీ కాలనీకి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయించారు. వర్షం వలన ఏమైనా నష్టం జరిగిందా అనే కోణంలో కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు .తదుపరి జీబీకేఆర్ ఎస్టీ కాలనీకి వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి ఆరా తీశారు.గత వర్షాల సమయంలో ఎస్టీ కాలనీలో చేపట్టిన సహాయక



చర్యలు ఫలప్రదం కావడంతో ప్రజలు ఊరట చెందారు. అనంతరం గంగమిట్ట, దేవతామహల్, సరస్వతి స్కూల్, లక్ష్మీప్రియ థియేటర్ ప్రదేశాలలో వాగులు, వంకలు వద్ద జేసీబీ యంత్రాలతో జరుగుతున్న పూడికతీత పనులను సర్పంచ్ పర్యవేక్షణ గావించారు. పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు, సలహాలు చేశారు. వర్షాలు సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మరింతగా శ్రమించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పారిశుద్ధ్య కార్మికులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్లగొండ్ల సుజన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయితీ అధికారి,ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గానూ ముందస్తు సహాయక చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ క్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శితో పాటు తమ కార్యాలయం సిబ్బంది పంచాయితీ పరిధిలోని 20 హ్యాభిటేషన్లలో వర్షపు పరిస్థితులను అంచనాలు వేస్తూ అందుకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ నల్లగొండ్ల సుజన తెలియజేశారు.

# చెరువుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు

- ఇరిగేషన్ ఏఈ ఓ.మహేంద్ర బాబు వెల్లడి....

ప్రస్తుత వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి చెరువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు జలవనరుల శాఖ వింజమూరు సెక్షన్-1 సహాయక ఇంజనీర్ ఓ.మహేంద్ర బాబు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఈ మహేంద్ర బాబు మాట్లాడుతూ ఇరిగేషన్ సెక్షన్-1 క్రింద మొత్తం 19 చెరువులు ఉన్నాయని పేర్కొన్నారు.వాటిలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గానూ నల్లగొండ్ల



బొడ్డువాగు చెరువు మరియు ఊర చెరువులలో 90 శాతం మేర నీరు చేరిందన్నారు.అదే విధంగా చంద్రపడియ చెరువు, బుక్కాపురం చెరువు,ఆరవీటి కిస్తీపురం చెరువు,నందిగుంట చెరువు,శంఖవరం చెరువు, మలపరాజువాగు చెరువులలో 30 శాతం మేర నీరు చేరి ఉన్నదన్నారు. ఎక్కడా కూడా ప్రమాదకరమైన పరిస్థితులు లేవని స్పష్టం చేశారు.అల్పపీడనం ప్రభావంతో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అప్రమత్తంగా ఉన్నామన్నారు.అత్యవసర పరిస్థితుల్లో చెరువు కట్టలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ముందుగానే ఇసుక బస్తాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సాగునీటి సంఘాల అధ్యక్షులను సమన్వయం చేసుకుంటూ చెరువుల్లో నీటి నిల్వల స్థితిగతులను అధ్యయనం చేస్తూ వాటికి అనుగుణంగా అంచనాలు వేస్తున్నామన్నారు.చెరువుల మనుగడ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా వాటిని సత్వరం పరిష్కారం చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఇరిగేషన్ ఏఈ మహేంద్ర బాబు తెలియజేశారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితునికి అప్పజెప్పిన ఎస్సై కిషోర్ కుమార్..

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..



మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎస్కె నాగుల్ మీరా అనే వ్యక్తి తన సెల్ ఫోన్ ను మార్గం మధ్యలో పోగొట్టుకోవడం వల్ల ఒక వ్యక్తికి దొరకడంతో బ్లూ కోట్ కానిస్టేబుల్ ప్రసాద్, హెూంగార్డ్ విజయ్ అందజేశారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి యొక్క సమాచారాన్ని తెలుసుకొని పోలీస్ స్టేషన్కు పిలిపించి ఆ వ్యక్తికి తిరిగి మొబైల్ ను ఎస్ఐ కిషోర్ కుమార్ అందజేశారు.

# పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్ల పంపిణీ

నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలలో పారిశుధ్య నిర్వహణ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కార్మికులకు అవసరమైన రెయిన్ కోట్లను నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు బుధవారం పంపిణీ చేశారు. స్థానిక 24/3 కల్లూరు పల్లి శ్రీలంక కాలనీ వార్డు సచివాలయం పరిధిలోని పారిశుధ్య కార్మికులకు వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి బ్రహ్మ నాయుడు రెయిన్ కోట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి ముని కిరణ్, వి.ఆర్.ఓ జనార్ధన్, వెల్ఫేర్ కార్యదర్శి చెంచు లక్ష్మి, ప్లానింగ్ కార్యదర్శి హసన్ తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీంకు ఘనంగా జయంతి ఉత్సవాలు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 :**

మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జాక్) ఆధ్వర్యంలో బయ్యారం మండలం రామాలయం సెంటర్ కొమరం భీమ్ కు పూలమాలలతో ఘనంగా జయంతిని నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గత 50సంవత్సరాల నుండి ఆదివాసులకు చెంచాల్సిన రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డి దారిన వచ్చిన వారికి దోచిపెట్టడం వల్ల ఈరోజు ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని మా ఊళ్ళో మారాజ్యం అనే నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిస్తూ
ఆంధ్రప్రదేశ్‌లో1978సంవత్సరంతర్వాత దొడ్డిదారిన వచ్చిన వారికి రిజర్వేషన్ కల్పించడంతో ఏజెన్సీ ప్రాంతానికివలసలువచ్చిఆదివాసులకు చెందవలసిన పోడు భూముల పైన ఆదివాసీల భూములను దొడ్డి దారినప్రభుత్వాలు వారికి కట్టబెడుతూ ఆదివాసీలను భూములకు దూరం చేస్తున్న అధికారుల నుండి మన





హక్కులను కాపాడుకోవాలంటే మనం ఇప్పుడు ఉద్యమించాల్సిన పరిస్థితి దాపురించిందని వారు అన్నారు.
మన రిజర్వేషన్లు మనం కాపాడుకోవాలంటే మన భూములపై మన హక్కు సాధించాలంటే రిజర్వేషన్ నిలుపుదలచేయాలనిప్రభుత్వాలపైనఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ ఉద్యమంలో
భాగంగానే నవంబర్ 3న ఐటీడీఎ ఏటూరి నాగారం అధిక సంఖ్యలో ఆదివాసి సమాజం పాల్గొని విజయవంతం చేసి మనకు జరుగుతున్న అన్యాయం పైన గలం ఇవ్వాల్సిన బాధ్యత మన పైన ఉంది.
లేకపోతే మన మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బయ్యారం మండల జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్, కొటెం పుల్లయ్య, పోలేబోయిన రామనర్సయ్య,వట్టం శ్రీను, ఇర్ప రామారావు, వర్స కన్నయ్య, కోరెం జంపన్న,చుంచు ప్రశాంత్,చుంచు నర్సయ్య, కొటెం విజయ్, కొటెం సూర్యనారాయణ, కోటెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## జి ఏస్ టి తగ్గింపు తో అన్ని వర్గాలకు మేలు

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 22**

మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు,పేస్టుల నుండి సిమెంట్
దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు..
బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్య సంస్థలను సందర్శించి జీఎస్టీ అమలు తీరు తెన్నులను పరిశీలించారు.
ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులు జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దుకాణాలను సందర్శించడం పెరిగిందని , అమ్మకాలు మునుపటితో పోలిస్తే పెరిగాయని ధరలు తగ్గడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.
ఒక్కో సిమెంట్ బస్తా పై 20 నుంచి 30 రూపాయలు తగ్గినట్టు చాకుంటకు చెందిన సిమెంట్ వినియోగదారుడు ఏముండ మల్లేశం
150 సీసీ స్కూటర్ కొనుగోలు పై జి ఏస్ టి తగ్గింపు తో పదివేల రూపాయలు తగ్గిందని నూతన స్కూటర్కొనుగోలు చేస్తున్న అనుమాండ్ల చంద్రమౌళి నిత్యావసర సరకులపై నెలకు ఐదు వందల నుండి నుండి వేయి రూపాయలు ఆదా అవుతున్నాయని కిరాణా వినియోగదారుడు హరి ప్రసాద్‌లు ఆనందం వ్యక్తం చేశారు.
ఈసందర్భంగా జివస్టి తగ్గింపు తో లబ్ధి పొందుతున్న వినియోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్ టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులనుసింగిరెడ్డికృష్ణారెడ్డి అభినందించారు.
జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డికృష్ణారెడ్డివాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.
కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి
గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,
అర్ధవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివాసి పోరాటయోధుడు కొమురం భీమ్ జయంతిని ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశమునకు ప్రభుత్వ జనరల్ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చింతా రమేష్ హాజరై మాట్లాడుతూ..కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ అనేవి అందరికీ సమానంగా అందాలని, అవి ప్రజలందరి హక్కు అని వాటికోసం నిజాం రాజుకు వ్యతిరేకంగా ఉద్యమించి యుక్త వయసులోనే అమరుడు అయ్యారని, వారు దేనికోసమైతే తన ప్రాణాలను త్యాగం చేసినారో అవి నేటికి ప్రజలందరికీ అందుబాటులో లేవని అన్నారు.
అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కొమురం భీమ్ గారు ఆనాడు ఆదివాసి సమూహాలపై నిజాం ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలను ఎదిరించి పోరాడిన వీరుడు అని, ఆయన చరిత్రను అధ్యయనం చేయాలని




ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దోపిడీ అసమానతలపట్లవిద్యార్థి,యువజనలుచైతన్యవంతులై పోరాడాలని పిలుపునిచ్చారు.అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ కొమురం భీమ్ చేసిన పోరాటాలను, వారి చరిత్రను పాఠశాల కళాశాల విద్యార్థులకు చేరవేయాలని ఆ రకంగా కొమురం భీమ్ ను ఈనాటి విద్యార్థి లోకానికి తెలియజేయాలని అన్నారు.
ఇంకనూ ఈ సమావేశంలో కోశాధికారి సోమ విష్ణువర్ధన్, రాచకొండ ఉపేందర్, పొనుగోటి రామకృష్ణ రావు, అక్కి రాము, గుగులోతు బద్రు నాయక్ ,మేడ వెంకటేశ్వర్లు, వాసం నాగేశ్వరరావు, కొడెం శ్రీనివాస్ , కుంజా రాము ,పులి దామోదర్, నరసింహ రావు, వేముల రవీందర్, ఆవు నూరి రవి, నాగరాజు, వెంకటేశ్వర్లు, జిలకర శ్రీహరి, గుడి బోయిన వెంకటేశ్వర్లు ,నేతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు కార్తీక మాస మహోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 22**

ఎమ్మెల్యే తో పాటు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు.
జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక మాస మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆలయ పూజారులు చింతలపూడి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మాస మహోత్సవాలను ప్రారంభించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకోని, అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్టోబర్ 22వ తారీకు నుంచి నవంబర్ 20వ తారీకు వరకు జరిగే కార్తీక మహోత్సవాలు శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో విజయవంతంగా జరగాలని అన్నారు,





భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎటువంటి తొక్కిసిలాటలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు, భక్తులకు ప్రతిరోజు త్రాగడానికి ఏర్పాటు చేసే మంచినీటిని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షణ చేయాలని మహోత్సవాలు జరిగిన అన్ని రోజులు ఎంపీడీవో పర్యవేక్షణలో శానిటేషన్ తోపాటు ప్రతిరోజు బ్లీచింగ్ ఉపయోగించాలని విద్యుత్ సమస్య లేకుండా ఎలక్ట్రికల్ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని అన్నారు, అలాగే దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా జంగారెడ్డిగూడెం డిఎస్పి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు, జిల్లా నాయకులు మండల నాయకులు ఆలయ అధికారులు మండల అధికారులు కూటమి నాయకుడు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఈనెల 27న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు వెల్దుర్తి రాక..!



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 22**

పల్నాడు జిల్లా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ మహోత్సవ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానునట్లు తెలుస్తోంది. ఈనెల 27న వెల్దుర్తి లోని టిటిడి కళ్యాణ మండపానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గౌతమ్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలు జరగనున్నాయి.
ఈ కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకానున్నట్లు సీఎంవో కార్యాలయం నుంచి బుధవారం అధికారికంగా షెడ్యూలు విడుదల కావడంతో, టూర్ కు సంబంధించి టిడిపి శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నాయి.

## ఉప్పలపాడు లో 20 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 22:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు 20 లక్షల వ్యయంతో వేసే సీసీ రోడ్లకు ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకులు జూలకంటి సాయి వివేకానంద రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి బుధవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.
ఈకార్యక్రమంలోఉప్పలపాడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్నహాస్పిటల్ శానిటేషన్,కార్మికులు చింత పల్లి

**జనసముద్రం న్యూస్,అక్టోబర్, తేది 22**



అల్లూరి జిల్లా, చింత పల్లి హాస్పిటల్ శానిటేషన్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ ఆసుపత్రి యాజమాన్యాలకు కాంట్రాక్టర్కు హెచ్చరించారు, గత 20 రోజుల క్రితం సంబంధిత సూపర్డెంట్ల ద్వారా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం సమస్య పరిష్కారం ముందుకు రాలేదని మండపడ్డారు, గతం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగడం జరిగిందని తెలియజేశారు,
ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఇచ్చే జీతాల్లో భారీ కోత విధిస్తున్నారని 2024 అక్టోబర్లో పెరిగిన రేట్లు ప్రకారం కనీసం 18,600 ఇవ్వాలని అయినా 11000 మాత్రమే ఇస్తున్నారని మంటపడ్డారు రోజు ఏ పని చేయాలో స్పష్టంగా క్యాలెండర్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు,డి, రామారావు, డి, ఈశ్వరావు, డి, గిరిబాబు, జి. గిరి, జె.రాములమ్మ, గున్నమ్మ, గంగమ్మ, పి, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయండి : పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు




**జనసముద్రంన్యూస్, నరసరావుపేట , అక్టోబర్ 22:**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు నిర్వహిస్తున్న బస్సు యాత్రలో వేలాదిగా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బస్సు యాత్రకు సంబంధించిన గోడ ప్రతులను ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు విద్యార్థులకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవటం లేదని అన్నారు. పీ పీ పి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారని, యూనివర్సిటీలను పట్టించుకోవటం లేదని, విద్యార్థుల హక్కులను హరించే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కాలేజీ తోపాటు పాలిటెక్నిక్, డిగ్రీ చేయాలని, సంక్షేమ హాస్టల్ లో వసతులు మెరుగుపరచాలని, విద్యార్థులకు ఫీజు, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మధు, హర్ష, శ్రీనివాసరావు, హేమంత్ కుమార్, సమీర్ భాష, జాన్ పాల్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు 100000 రూపాయలు విరాళం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:22**





తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు ద్వారంపూడి వెంకటరెడ్డి శ్రీమతి వీరయ్యమ్మ దంపతుల కుమారుడు సత్యనారాయణరెడ్డి శ్రీమతి చంటమ్మ దంపతులు శ్రీ అయ్యప్పస్వామి నూతన అలయంనకు ఒక లక్ష రూపాయలు(1,00000) విరాళంగా కమిటీవారికి అందజేశారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి) మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు,భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.

## నేడు మాచర్ల డిఎం బత్తుల వీరాస్వామి తో జరుగునున్న డయల్ యువర్ డీఎం కార్యక్రమము



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 22 :**

నేడు అనగా 23-10-25 గురువారం పల్నాడు జిల్లా మాచర్ల డిపో నందు డయల్ యువర్ డీఎం కార్యక్రమము నిర్వహించబడును. కావున మాచర్ల మరియు పరిసర గ్రామ ప్రజలు మరియు ప్రయాణీకులు వారి గ్రామాలకు సంబంధించిన బస్సుల విషయములో సమస్యలు, సూచనలు మరియు సలహాలు 9959225432 నంబర్ కు ఫోన్ చేసి డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కి తెలిజేయవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమము నేడు ఉదయం 11.00 గం ల నుండి 12.00 గంల వరకు జరుగును.

# విద్యుత్ షాక్ తో మూడు గేదెల మృతి.




జనసముద్రం న్యూస్ చింతలపూడి అక్టోబర్ 22

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి మొక్కజొన్న ఫ్యాక్టరీ వద్ద వెలగలపల్లి గ్రామానికి చెందిన గోలి సత్యనారాయణ రెడ్డి మూడు గేదెలు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ వైరు తెగి విద్యుత్ షాక్ తో మూడు గేదెలు మృతి చెందాయి. మూడు గేదెలు విలువ సుమారు మూడు లక్షలు ఉంటాయని రైతు సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

## 25 లక్షల రూపాయల నిధులతో.

## మైసన్నగూడెంలో 385 మీటర్ల పొడవుతో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 22



ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం అగ్రహారం గ్రామంలో రోడ్లకు మహర్దశ పట్టనుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. మైసన్నగూడెం అగ్రహారం గ్రామంలో 385 మీటర్లతో ఏర్పాటు చేసిన సిసి రోడ్లకు బుధవారం నాలుగు సీసీ రోడ్లను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు జడ్పిటిసి ప్రజా ప్రతినిధులు మండల అధికారులు గ్రామ మండల కూటమి నాయకులు పాల్గొన్నారు..



## గుండాలేరు నీటి ప్రవాహ ఉధృతం

## దారి మూసివేసిన అధికారులు

ఓబులవారి పల్లి,జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ నుండి వై.కోట కు వెళ్లే దారి లో కాజ్ వే పై గుండాలేరు నుండి నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడం బాలిరెడ్డి పల్లె నుండి వైకోటకు వెళ్లే దారి మూసివేయడం జరిగినది మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు ఆధ్వర్యంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఓబులవారిపల్లి మండల తాసిల్దార్, మండల ఆర్ ఐ ,మరియు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా ఆకస్మికంగా పరిశీలించి దారిని మూసివేయడం జరిగింది మండల అభివృద్ధి అధికారి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని వర్షానికి విద్యుత్ ప్రమాదం కుంటల ప్రమాదం, రోడ్లు మీద స్కూటర్ పై వెళ్లే సమయంలో గుంతలలో నీరు నిల్వ ఉండడం ద్విచక్ర వాహనదారులు రోడ్డు సమాంతరంగా ఉన్నదని గుంతలో పడే ప్రమాదాలు చాలా వరకు ఉన్నాయని వర్షాలకు అత్యవసర సమయంలో తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఓబులవారిపల్లి మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు ప్రత్యేకంగా తెలిపారు.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీని సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానం చేసిన

## జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22



మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 22 బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఈరోజు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ. దేశ సరిహద్దులో సైనికులు ఎంత ముఖ్యమో దేశంలో పోలీసు వ్యవస్థ అంతే అవసరం దానికి అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీ శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే యూరియా సమస్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడము వరదల సమయంలో 18 మండలాల ఎస్సైలను సిఐలను డీఎస్పీలను అలర్ట్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడడం మరియు డ్రగ్స్ విషయంలో వారు చేస్తున్న సేవలకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు వారిని అభినందించి సన్మానం చేయడం జరిగింది. పోలీస్ వ్యవస్థ అంటేనే నమ్మకం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక ధర్మేశ్వరరావు. జాయింట్ సెక్రెటరీ గండి మురళి తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి కుమారుడు శివారెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వాములుకి అన్నదానం



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:22

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 7వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ చైర్మన్ మరియు గురుస్వామి సబ్బేళ్ళ రామారెడ్డిస్వామి కుమారుడు శివారెడ్డి జన్మదినం సందర్భంగా స్వాములుకి అన్నదానం జరిపించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కీర్తిశేషులు సత్యనారాయణ రెడ్డి భార్య లక్ష్మీ, సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)శ్రీమతి గౌరీలక్ష్మి దంపతులు సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి(ఎంపీటీసీ)శ్రీమతి సుజాత దంపతులు,కొవ్వూరిమురళీకృష్ణారెడ్డి శ్రీమతి లక్ష్మీదుర్గా, సబ్బేళ్ళ వీరవెంకట సత్యనారాయణరెడ్డి శ్రీమతి లక్ష్మీ సాహిత్య దంపతులు,సబ్బేళ్ళ శివారెడ్డి,హరి పవన్ రెడ్డి మరియు వారి బంధువులు,స్నేహితులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు..

## ఒంటిమిట్ట మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగాప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 22:

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒంటిమిట్ట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి హెచ్చరించారు

రాగల నాలుగైదు రోజులలో ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ ఉరుములు మెరుపులు అక్కడక్కడ ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు

భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల వర్షాల కారణంగా సంభవించే ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.వాగులు, వంకలు, చెరువులు, నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు

ముఖ్యంగా ప్రజలు వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించేటప్పుడురోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు

చెట్ల కింద నిలబడటం, విద్యుత్ తీగల కింద, రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు సైడ్ కాలవల దగ్గర ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు

ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని చాలా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్నసంబంధిత అధికారులకు తెలియజేయగలరు

## మానవత్వం పరిమళం – టీడీపీ మాజీ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తన నియోజకవర్గ పరిధిలోని ప్రజల యోగక్షేమాలను నిరంతరం తెలుసుకుంటూ, వారికి అండగా నిలుస్తున్నారు.

ఈ క్రమంలో, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మాజీ గ్రామ పార్టీఅధ్యక్షులుఎనమదలవెంకయ్యారావుఅనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి వచ్చింది.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మల్లవల్లిలోని శ్రీ ఎనమదల వెంకయ్య రావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

వారి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులు



మరియువైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ, “ ఎనమదల వెంకయ్య రావు పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. ఆయన త్వరగా కోలుకొని, మళ్లీ యధావిధిగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మెరుగైన వైద్య సేవలకు నా వంతు



సహాయంఎల్లప్పుడూఉంటుంది”అనిభరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే యార్లగడ్డ చూపిన అభిమానానికి, ఆప్యాయతకు ఎనమదల వెంకయ్య రావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు: ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం



గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22

గన్నవరంనియోజకవర్గంలోపర్యటన:

మార్గమధ్యంలోనే సమస్యల పరిష్కారం

గన్నవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుగన్నవరంనియోజకవర్గంలోపర్యటించారు.



ఈ పర్యటనలో ఆయన మార్గమధ్యంలో పలు గ్రామాలలో ఆగి ప్రజలను కలిశారు.

ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను విప్ యార్లగడ్డ వెంకట్రావుకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సమస్యల తీవ్రతను, తక్షణ అవసరాన్ని గుర్తించి, అక్కడికక్కడే వేగవంతమైన స్పందన తెలియజేశారు.

ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారం కోసం, విప్ వెంకట్రావు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడారు. సమస్యల యొక్క ప్రాధాన్యతను వారికి వివరించి, వాటిని వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం విప్ యార్లగడ్డ వెంకట్రావు తక్షణమే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధి తమ సమస్యలకు వెంటనే స్పందించడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు.

## సమైక్య సర్వసభ్య సమావేశం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

ఏలూరు జిల్లా,ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల లో బుధవారం మండల సమైక్య సర్వసభ్య సమావేశం ఎంతో ఘనంగా జరిగింది.

ఈ సమావేశానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.ద్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి పురుషుల కంటే ఎక్కువ హోదాలో మహిళలను నిలబెట్టిన ఘనత ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దక్కుతుందని ద్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ద్వారా కుటుంబాలను ఉన్నత స్థితిలో నిలపడానికి మహిళా శక్తి ఎంతో అవసరమని అన్నారు.ఈ సందర్భంగా ద్వాక్రా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.

జివెస్టి తగ్గింపు సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.మీకెప్పుడు ఏ అవసరం వచ్చినా మీకు అన్నగా అండగా ఉంటానని అన్నారు.సూపర్ జివెస్టి సూపర్ సేవింగ్స్, ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, లంకా సత్యనారాయణ ,గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత ,మాజీ జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీ రమణి , సీనియర్ నాయకులు దేవరపల్లి వీరస్వామి చౌదరి , ఏపూరి దాలయ్య ,జడ్పీటీసీ శ్యామ్యులు , తుంపాటి సత్యనారాయణ,సొసైటీ చైర్మన్ లు అద్దంకి రామచంద్ర శేఖర్ ,రేగంటి రాంబాబు ,మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహ మూర్తి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ , ద్వారక తిరుమల గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, ఏపిఎం అరవింద్ అమ్మ, మండల వెలుగు సి సి లు ,మండలం లోని వివోఏ లు ,వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు



అనుబంధ సంఘాల ప్రతినిధులు ,స్థానిక కూటమి నాయకులు తదితరులున్నారు.




-వంకలు వాగులు ప్రవాహాలకు పిల్లలు దూరంగా ఉండాలి

- మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు తెలిపారు

వాగులు వంకలు చెరువులు కుంటలు, భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు,ప్రవహించే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటికి ఎవరు రావద్దని తెలిపారు అధికారుల సూచన మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ తీగల కింద, చెట్ల కింద నిలబడడం ప్రమాదకరమని తెలిపారు ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధించిన అధికారులకు తెలపాలని ఆయన అన్నారు రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ జాగ్రత్త వుండాలి అని మండల అభివృద్ధి అధికారి సగిలి విజయరావు ప్రత్యేకంగా మండల ప్రజలకు ప్రత్యేక ప్రకటన ద్వారా మరియు కొన్ని ప్రాంతాల్లో ఆకస్మికంగా సందర్శించి అన్ని గ్రామపంచాయతీలలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ముఖ్యంగా గ్రామ శివారు ఉంటున్న ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ప్రత్యేకంగా తెలిపారు.

## టీడీపీ పెద్దల పరామర్శ – మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ





**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22**

గన్నవరం నియోజకవర్గంలో రాజకీయ్యాలకు అతీతంగా మానవత్వాన్ని చాటుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు.

గన్నవరం నియోజకవర్గం, వీరపనేని గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు ఉయ్యూరి శ్రీరామ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

శ్రీరామ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ, “రాజకీయాలు వేరు, మానవ సంబంధాలు వేరు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి క్షేమం కోరడం నా బాధ్యత. ఉయ్యూరి శ్రీరామ రెడ్డి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని తెలిపారు.

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంట స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనారోగ్యంతో ఉన్న పార్టీ పెద్దలను పరామర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ తీరును వీరపనేని గూడెం గ్రామస్తులు, టీడీపీ శ్రేణులు అభినందించారు.

## వర్షాల కారణంగా ఒంటిమిట్ట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 22:**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య తెలిపారు వాగులు వంకలు చెరువులు నదులు భారీ వర్షాల కారణంగా ప్రవహించే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటికి ఎవరు రావద్దని తెలిపారు అధికారుల సూచన మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు ముఖ్యంగా సోమశిల ముంపు గ్రామాలైన పెన్న పేరూరు, ఇబ్రహీంపేట, వెంకటాయపల్లి, గంగ పేరూరు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ తీగల కింద, చెట్ల కింద నిలబడడం ప్రమాదకరమని తెలిపారు ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధించిన అధికారులకు తెలపాలని ఆయన అన్నారు. కడప జిల్లాలో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు టిడిపి నాయకుల ను ఏదైనా విపత్తు జరిగితే సహాయ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు పదివేల రూపాయలు విరాళం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:22:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు రామవరం గ్రామ వాస్తవ్యులు కర్రి సత్యనారాయణరెడ్డి(జెమ్మి)శ్రీమతి వరలక్ష్మి దంపతులు శ్రీ అయ్యప్పస్వామి నూతన అలయంనకు 10000రూపాయలు విరాళంగా కమిటీవారికి అందజేశారు.

ఈసందర్భంగాఆలయచైర్మెన్సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి) మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు,భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ: మస్తాన్ వలీ కుటుంబాన్ని ఓదార్చిన ప్రభుత్వ విప్





**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో పర్యటించారు.

ఈ పర్యటనలో భాగంగా, ఆయన బాపులపాడు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి వెళ్లారు. ఇటీవల మరణించిన ఆ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ వలీ అల్లుడుషేక్బషీర్కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నేరుగా షేక్ మస్తాన్ వలీ ఇంటికి వెళ్లి, షేక్ బషీర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను, బంధువులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.

ఈ కష్ట సమయంలో తాను మరియు ప్రభుత్వం అండగా ఉంటామని, ఏ సహాయం కావాలన్నా సంప్రదించవచ్చని వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నమండెం నూతన ఎంపీడీవోగా టి సురేష్ బాబు



**చిన్నమండెం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**

చిన్నమండెం మండలం నూతన ఎంపీడీవోగా టి సురేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి యు ఆర్ డి గా పనిచేస్తున్న బదిలీపై ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పెన్షన్స్ ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి సమాచారంతెలిపితేవెంటనేపరిష్కరిస్తామని పేర్కొన్నారు

## వల్లభనేని వంశీ మోహన్ పుట్టిన రోజు వేడుకలు జరపటం నేరమా? గన్నవరం పోలీసుల వైఖరిపై జిల్లా ఎస్పీకి లెటర్ పంపిన గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22**

గన్నవరం నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు అనేక గ్రామాలలో వేడుకలు జరుపుకుంటూ ఉంటే గన్నవరం పోలీసులు అత్యుత్సాహం చూపించి వై ఎస్ ఆర్ పార్టీకి చెందిన కార్యకర్తలను జరపటానికి వీలు లేదని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్లారు. వేడుకలు జరుపుకోవటం నేరమా? విచారించి తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆమె అన్నారు. అంటే వివాహాలు, పూజలు, చనిపోయిన సందర్భంగా అనేక సందర్భాలలో బ్యానర్‌లు వినియోగిస్తున్నారు. వారందరూ పోలీసుల పర్మిషన్ తీసుకొని జరుపుతున్నారా అని తెలియ జేస్తున్నాను అన్నారు. అలాగే ఆయా సందర్భాలలో కూటమి నాయులు మరియు ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పుట్టిన రోజు వేడుకలకు రోడ్లపై కరెంట్ స్తంభాలకు బ్యానర్లు కట్టరు, వాటికి పర్మిషన్ ఉందా? అధికారంలో ఉన్నా వారికి ఒక రూలు, మిగిలిన వారికి వేరే రూలు ఎక్కడైనా చట్టం లో వ్రాసారా అని అడుగుతున్నాను అన్నారు.

గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తి నగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేసుకున్న కార్యకర్తలను వేడుకలను అడ్డుకున్న పోలీసులు, డీజే బాక్స్ లు అనుమతి లేదని, కేక్ కటింగ్ కు కూడా అనుమతి లేదని అడ్డుకున్నారు. కేసరపల్లిలో మా కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. కేసులు పెట్టి వేధిస్తున్నారు. నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఆటంకాలు పెడుతూ బెదిరింపులు చేసారు. ఈ చర్యలు సరైనవి కావున మీరు నేను పెట్టిన అర్జీపై విచారణ జరిపించి భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని అర్జీ పంపినట్లు తెలిపారు.

## జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలి

**- సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ (08561-293006) ను సంప్రదించవచ్చు....**
**- జిల్లా ప్రజలకు సూచించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22:**

అన్నమయ్య జిల్లాలో మరియు దక్షిణాంధ్ర ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయవలసిందిగా జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు.

బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి హోం శాఖ మంత్రివర్యులు అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా



సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

ఈ సందర్భంగా హోం శాఖ మంత్రివర్యులు అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ, తదితర బలగాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా రహదారులు మరియు భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక మరియు విపత్తుల నిర్వహణ శాఖ తదితర శాఖల అధికారులకు భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. జిల్లాలో వాగులు వంకల దగ్గర ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు మరియు భవనాలు శాఖ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తగిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. సహాయక చర్యలకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను (08561-293006) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

## ఘనంగా జరిగిన స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ పలు సేవకార్యక్రమాలతో ఉత్సాహంగా జరిగిన జన్మదిన వేడుకలు







**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 22**

గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో స్రవంతి చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ విరామాచినేని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, చదువుల్లో రాణించి ముందు వుండే విద్యార్థుల కు లక్షల రూపాయలు ఆర్థికసాయాలు అందిస్తూ అందరికి విద్య ఇది మన అందరి బాధ్యత అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, బాపులపాడు ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెమికల్ ల్యాబ్ కు అవసరమగు సామాగ్రిని అందచేయడం, గణిత టీచర్ డిప్టేషన్ ట్రాన్స్ఫర్ అయ్యరని తెలుసుకొని పాఠశాలలో అధ్యాపకులు లేకపోవడం తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని సొంత నిధుల తో లెక్చరర్ ని ఏర్పాటు చేయడం, ఈ రోజు ఆయన జన్మదిన సందర్భంగా అబ్యాగులకు, అన్నార్తులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు, భోజన పొట్లాలు, పండ్లు, అందజేయడం,గ్రామంలోని చిరు వ్యాపారుల కోసం టీ, స్నాక్స్,కూల్ డ్రింక్ స్టాల్ ని, తోపుడు బండ్లు, టిఫన్ బళ్ళు,క్రీడా సామాగ్రి అందచేయడంతో పాటు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యార్థులకు స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులుఆయనచేస్తున్నసేవలనుకొనియాడుతున్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దాసరి వెంకట బలవర్ధన రావు, యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజషన్ స్థాపకులు బొల్లెద్దుభాగ్యరాజు,రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, టిడిపి సీనియర్ నాయకులు వీరమాచినేని బుజ్జి, టీడీపీ సీనియర్ నాయకులు కడగల శ్రీనివాసరావు,ముత్యాల సువర్ణరాజు,మాజీ వార్డ్ సభ్యులు గొట్టపు వాసుదేవరావు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దాం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 22 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంగా నియోజకవర్గంలో అలాగే రాష్ట్రంలో ఒక అద్భుతమైన సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం రెండిటిని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఈ రాష్ట్రం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తపన పడుతూ ముందుకు వెళుతున్న ఈ సమయంలో మన వంతుగా కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ అలాగే జనసేన పార్టీని బూత్ స్థాయి, గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రానున్న స్థానిక ఎన్నికలకు ఒక ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.






ఈ మధ్యకాలంలో కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్యను మాచర్ల జనసేన పార్టీ తరఫున ఖండించడం జరిగింది. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి అండగా నిలబడింది. ఇటువంటి కుటుంబ అంశాన్ని రెండు కులాల మధ్య సమస్యగా సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని వైసీపీ పార్టీ వైసీపీ నాయకులు చేస్తున్న శవ రాజకీయాలు, స్వార్థ రాజకీయాలను తిప్పి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులి హరి, మండలాధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, ఐటి కోఆర్డినేటర్ ఆరిగెల వెంకట్రామయ్య, వీర మహిళ కొప్పుల వెంకటరమణ, రాచమల్ల నజూర్ యాదవ్,వెండి నాగ శేషయ్య, బీమా అమరయ్య, రుద్రాల రవి,కొత్త గోపి, బండి నాసరయ్య,ఆవుల కోటయ్య, బూస శ్రీనివాసరావు మరియు పలువురు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# రాజంపేట మరియు చిట్వేల్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ.



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 22 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా, రాజంపేట మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం లోని చిట్వేల్ మండల పోలీస్ స్టేషన్ లను నేడు బుధవారం జిల్లా ఏస్పీ దీరాజ్ కునుబిల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అనంతరం స్టేషన్ రికార్డులు, కేసుల పరిశీలన, సిబ్బందిపనితీరు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించి పలు సూచనలు చేశారు.

జిల్లాఎస్పీమాట్లాడుతూ....“పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరగా న్యాయంఅందించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా వ్యవహరించి, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెంచాలి,” అన్నారు. అలాగే నేరాల విచారణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచాలని, గస్తీ చర్యలను బలోపేతం చేయాలని, ఫిర్యాదులను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సమస్యలను ఆలకించి తక్షణ సహాయం అందించడమే పోలీస్ విధి అని గుర్తు చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి కొన్ని మార్పులపై సూచనలు చేశారు.

అనంతరం జిల్లా ఏస్పీ చిట్వేల్ మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ ను పరిశుభ్రత గా ఉంచుకోవలని, స్టేషన్ పాత భవనం కావడం తొ తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కేషు లకు సంబందించిన రికార్డులను తనిఖీ చేసేరు.తరువాత సరిహద్దు లో ఉన్న అనుంపల్లి చెకపోస్ట్ వద్ద నిరంతరం పక్కడబందిగా తనిఖీలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ , సీఐ నాగార్జున, ఎస్ఐ వెంకటేశ్వర్లు, స్టేషన్ మరియు చిట్వేల్ మండలం ఎస్ఐ,జి.నవీన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొయ్యూరు జడ్పిటిసి వారా నూకరాజుహత్యపార్టీతీరని లోటు



కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 22

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,వైసిపి జడ్పిటిసి వారా నూకరాజుదారుణహత్య కూగురయ్యారు .రోలుగుంట మండలంచటర్జీపురంవద్ద ఆయనకుపది ఎకరాలభూమి ఉంది.

భూమికిసంబంధించిన పట్టా జడ్పీటీసీ వారా నూకరాజుపేరుమీదే ఉన్నది.అయితే ఆ భూమిని చటర్జీ పురం గ్రామానికి చెందిన కొందరుసాగుచేస్తు అనుభవిస్తున్నారుగతకొన్ని సంవత్సరాలుగాఈభూమి విషయంపైప్రస్తుతసాగుచేస్తూ అనుభవిస్తున్న గిరిజనులకు,జడ్పీటీసీ వారా నూకరాజుకి మధ్య గొడవలు జరుగుతున్నాయి.గతంలో ఆయన మీద గిరిజనులు దాడి చేయగా ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు రెండు నెలల పాటు చికిత్స పొంది,ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సంగతి తెలిసినదే.

ఈ గొడవల నేపథ్యంలో ప్రస్తుత సాగుదారులపై బైండోవర్ కేసులు కూడా పోలీసులు నమోదు చేశారఈనేపథ్యంలో సోమవారంఉదయంజడ్పిటిసి వారానూకరాజుభూమిదగ్గరికి వెళ్లగాప్రస్తుత సాగుదారులుఆయననుచుట్టు ముట్టికర్రలు, కత్తులతో దాడిచేసి హతమార్చారు.

సమాచారం అందుకున్న రోలుగుంట పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టారు.

# ఎంప్లాయిస్ అండ్ పెన్షన్ల విభాగం అధ్యక్షుడిగా ఎర్రసాని గంగిరెడ్డి నియామకం



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 .

రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షుడిగా లక్కిరెడ్డిపల్లి మండలం గుడ్లవారిపల్లెకు చెందిన రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ ఎర్రసాని గంగిరెడ్డిని వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదలైంది. తనకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగిస్తూ తనపై మరింత బాధ్యత పెంచుతూ తనను రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షులుగా నియమించడానికి కృషిచేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాపత్తిన రెడ్డయ్య, జడ్పిటిసిరమాదేవిలకుకృతజ్ఞతలుతెలుపుతున్నానన్నారు.ఎంప్లాయిస్ అండ్ పెన్షన్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కార దిశగా అడుగులు వేస్తానని గంగిరెడ్డి తెలిపారు. గతంలో తాలూకా ఎన్జీవో ప్రెసిడెంట్గా సుదీర్ఘంగా పనిచేశాను కాబట్టి ఆ అనుభవంతో సమస్యల గళం వినిపిస్తు ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ లకు అండగా ఉంటానన్నారు.

# దాతలకు గొప్ప అవకాశం శాశ్వత నిత్య అన్నదానం కు బియ్యం, నిత్యావసర సరుకులు అందించండి



ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ, రాళ్లచెరువు పల్లి గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమం కొరకు దాతలు స్వయంగా సందర్శించి నిత్యవసర సరుకులు బియ్యం అందించి గొప్ప దాతృ హృదయం చాటుకునటుకు గొప్ప అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9703105755,9030068619,8501005384, 7893603901,9440883354,7382868619.

# రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటిన కృష్ణాజిల్లా క్రీడాకారులు




కృష్ణాజిల్లా,జనసముద్రం న్యూస్.అక్టోబర్ 22

కాకినాడలోని లక్ష అంతర్జాతీయ పాఠశాలలో అక్టోబర్ 18, 19 తేదీలలో నిర్వహించిన 12వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా క్రీడాకారులు సత్తా చాటారని జిల్లా ఫెన్సింగ్ సంఘ కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. ఈపీ బాలురు జట్టు, సేబర్ బాల, బాలికలు జట్లు తృతీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే వ్యక్తిగత బాలికల ఇప్పి విభాగంలో వేమిరెడ్డి ప్రత్యుష, బాలుర సేబర్ విభాగంలో ఫైజాన్ బియ్యం కాంస్య పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ రాష్ట్ర విజేతలను, జాతీయ పోటీలకు ఎంపికైన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఫేసింగ్ క్రీడను జిల్లా నలుమూలన అభివృద్ధి చేస్తున్న కృష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ పాఠశాలలో కూడా నిత్యం ఫెన్సింగ్ క్రీడను అభ్యసిస్తున్న క్రీడాకారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య, వ్యాయామ విద్య విభాగ అధిపతి, ఫెన్సింగ్ శిక్షకులు విజయ్ కుమార్ గోగులమూడి పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# శ్రీ నరసింహ ఫర్టిలైజర్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి...



రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

బుధవారం మధ్యాహ్నం పట్టణంలోనే బస్టాండ్ రోడ్ నందు బొజ్జ ఆదిరెడ్డి & గంగిరెడ్డి ల ఆహ్వానం మేరకు వారు నూతనంగా నిర్మించిన శ్రీ నరసింహ పేస్ట్ & ఫెర్టిలైజర్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ..

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు బోనమల ఖాదరవల్లి మరియు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్స్ యజమాని ఆదిరెడ్డి కి మంత్రి రాంప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లారీ ఓనర్ బాషా గారి కుమారుడు జనైద్ ఖాన్ నిఖా నిశ్చితార్థం కార్యక్రమంలో సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి జనసముద్రం న్యూస్ 22

రాయచోటి పట్టణం ఆఫ్జల్ కళ్యాణ మండపంలో బుధవారం రోజు రాయచోటి పట్టణం పెట్రోలుబంక్ ఏరియా వాస్తవ్యులు లారీ ఓనర్ బాషా కుమారుడు జునైద్ ఖాన్ - షేక్ నఫీసా వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆసుపత్రి అభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి





**- రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిని ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తాం.**

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

బుధవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు అభివృద్ధి కమిటీ సంఘం మరియు హాస్పటల్ సూపర్డెంట్ వారు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ...

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి,ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు... ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు దుశాలవ పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు...

ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్, ప్రధాన వైద్యులు, అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి,రవీంద్రారెడ్డి బోనమల ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా శ్రేయస్సు కోరుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.

## - స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి



చిన్నమండెం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22

చిన్నమండెం మండలం బోర్ రెడ్డి గారి పల్లెలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు...

ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు...

# మహిళా డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం.




కొయ్యూరు జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 22

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన “ఈగల్ స్పెషల్ ఫోర్స్” ఆధ్వర్యంలో కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ఎస్.నారాయణరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,మాట్లాడుతూ “మాదకద్రవ్యాల వినియోగం వలన అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని, డ్రగ్స్ వాడకం మన ఆరోగ్యాన్ని,భవిష్యత్తును నాశనం చేస్తుందని,కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్ జోలికి పోకుండా,ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి” అని విద్యార్థినులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ “విద్యార్థులు బాగా చదువుకొని,మంచి స్థాయిలో స్థిరపడాలని, సమాజానికి ఆదర్శంగా ఉండాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెటి మహాలక్ష్మీ, ఈగల్ ఫోర్స్ సభ్యులు ఆర్.శ్రీరామ్ మూర్తి (ఎస్ఐ ఆఫ్ పోలీస్),సి.హెచ్. శేఖర్ (పోలీస్ కానిస్టేబుల్),అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram